క్లుప్తంగా

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

ఆత్మకూరు(ఎం): ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, వంటిపెంటి గోపాల్‌రెడ్డి, చెరుకు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

ఆలేరురూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామంలో మాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షుడు ధార ఎల్లయ్య, వైఎస్ ఎంపీపీ గాజుల లావణ్యవెంకటేష్, కొరుకొప్పులు కిష్టయ్య, జనగాం పాపిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

ఆత్మకూరు(ఎం): ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన గట్టు చందు కుటుంబానికి చందు స్నేహితులు అండగా నిలిచారు. జెడ్పీ ఉన్నత పాఠశాల 2016–17 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం చందు కుటుంబాన్ని పరామర్శించి రూ. 40వేల ఆర్థికసాయం అందజేశారు.

ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా స్వామి


నియామక పత్రం అందజేస్తున్న కిష్టఫర్

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా కదిరేని స్వామిని నియమిస్తూ శుక్రవారం ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి కిష్టఫర్, మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయామకారుల హక్కుల సాధనకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

గుండాల : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అట్ల పృథ్వీరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. చామల కిరణ్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి అదిష్టానం టికెట్ ఇచ్చిందన్నారు. కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపునకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు.

కీసర స్వామి మృతి సీపీఐకి తీరనిలోటు


నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

వలిగొండ : సీపీఐ సీనియర్ నాయకుడు కీసర స్వామి మృతితో పార్టీకి తీరనిలోటని సీపీఐ పార్టీ నాయకుడు ఎలగందుల అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని దుప్పెల్లికి చెందిన కీసర స్వామి గురువారం మృతిచెందాడు. శుక్రవారం ఆయన మృతదేహాన్ని సీపీఐ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక యాదయ్య, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, నరిగే యాదయ్య,కట్ల యాదగిరి,యాస జనార్దన్ రెడ్డి,సుద్దాల సాయికుమార్, కవటి సుధాకర్, కృష్ణ కుమార్,పలుసం సోమల్లు, నోముల నర్సయ్య, పాల్గొన్నారు.

నేడు బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

భువనగిరి : ఈ నెల 30న బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శివకుమార్, అశోక్, చందా మహేందర్ గుప్తాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న సమావేశానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ పొలిటికల్ ఇన్‌చార్జ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేదెప్పుడో?

- మండలంలో ఊపందుకున్న వరి కోతలు
- నేటికీ ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుని నష్టపోతున్న రైతులు

గుండాల: మండలంలో వరి కోతలు ఊపందుకున్నాయి. అయినా ప్రభుత్వం నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదు. దీంతో వరికోతలు పూర్తయిన రైతులు అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడుస్తుందేమోనన్న భయంతో వెంటనే ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుని నష్టపోతున్నారు.

యాసంగిలో మండలంలో 14295 ఎకరాల్లో వరి సాగు చేశారు. 285 మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. కాగా మండలంలో వరి కోతలు మొదలై 15 రోజులు అవుతున్న ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. దీంతో వరికోతలు కోసిన రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవరకు ధాన్యాన్ని నిలవ్వచేయలేక ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకుని నష్టపోతున్నారు.

క్వింటా రూ.1900లకే..

ప్రభుత్వ మద్దతు ధర ఏ–గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2,203, బీ–గ్రేడ్ ధాన్యానికి రూ.2183లు ఉండగా ప్రైవేటు వ్యాపారులు క్వింటాకు రూ.1900లు మాత్రమే చెల్లించి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీనికితోడు తరుగు పేరుతో కొంత, కమీషన్ పేరుతో మరికొంత ఇలా రకరకాల కోతలతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు.


గుండాలలో వేబ్రిడ్జి వద్ద పోసిన ధాన్యం

ఇష్టానుసారంగా వేబ్రిడ్జిల ఏర్పాటు..

ప్రభుత్వ అధికారులు వే బ్రిడ్జి కాంటాలపై నిఘా పెట్టకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు తమ ఇష్టానుసారంగా వేబ్రిడ్జిలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకుంటే పెట్టుబడి కూడా రావడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు.

గతంలో 17ధాన్యం కొనుగోలు కేంద్రాలు

గతంలో మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 10 సెంటర్లు, ఐకేపీ ఆధ్వర్యంలో 7 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సీజన్‌లో మండలంలో ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేస్తారన్నది ఇంకా నిర్ణయించలేదని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఆలస్యం చేయకుండా వెంటనే ధాన్యం కొనుగోలు కేం ద్రాలు ప్రారంభించాలని పలువురు రైతులు కోరుతున్నారు.


ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసిన ధాన్యం

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



గుండాలలో ఏర్పాటు చేసిన వే బ్రిడ్జి సెంటర్ లో 35 క్వింటాల ధాన్యం అమ్మాను. క్వింటాకు రూ.1950 ధర వేసి నూటికి రూ.2 కమీషన్ తీసుకుని 15 రోజులకు డబ్బులు ఇస్తామన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతోనే ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం అమ్ముకోవాల్సి వచ్చింది.

– ఎలిపెద్ది భిక్షంరెడ్డి, రైతు, మాసాన్‌పల్లి

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం



కలెక్టరేట్‌లో శనివారం సమావేశం ఉంది. సమావేశంలో ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల మేరకు త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి. ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దు.

– నాగయ్య, పీఏసీఎస్ సీఈఓ

వైభవంగా చెన్నకేశవస్వామి రథోత్సవం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారిని నెలకొల్పి డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాల మధ్య పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణురెడ్డి, కొంగరి కృష్ణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి భారత లవకుమార్, బండారు ప్రకాశ్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సన్న నర్సింహ, మాజీ సర్పంచ్ బాలచంద్రంగౌడ్, గుండ్ల శంకర్, రాజమల్లేశ్, ఎల్లస్వామి, సప్పిడి చంద్రశేఖర్‌రెడ్డి, ఇట్టమోని నరేందర్, నార్లకంటి రాంరెడ్డి, ఇట్టమోని మహేశ్, బాల్‌రెడ్డి, బద్దం రాజు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు గోదాసు శ్రీశైలం, ఉడుగు శ్రీకాంత్‌గౌడ్, కె. శ్రీకాంత్, వినోద్‌రెడ్డి, ప్రభాకర్, మమత శ్రీశైలం, బద్దం నర్సింహ, శేఖర్, అర్చకులు నర్సింహామూర్తి, ఎస్. మహేశ్, శేఖర్‌రెడ్డి, నర్సింహ, నవీన్‌కుమార్, వేణు, ఒంటెద్దు ఎల్లయ్య, పుట్టపాక వెంకటేశ్ పాల్గొన్నారు.


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించుకోవాలి

భువనగిరిటౌన్ : మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని పలువురు అన్నారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో వివిధ పార్టీలు, కుల, ప్రజా సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 5న భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతులను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బాలరాం, సీపీఎం పట్టణ అధ్యక్షుడు మాయ కృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెల్వర్తిలో ఉచిత వైద్య శిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

వలిగొండ : మండలంలోని వెల్వర్తిలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొబైల్ మెడికేర్ యూనిట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు చల్లా జయశ్రీ, రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, లావణ్య, జ్యోతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగానికి అధిక నిధులు కేటాయించాలి

చౌటుప్పల్ : చేనేత రంగానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ చేనేత సహకార సంఘం 48వవార్షిక, 61వ సాధారణ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు మార్కెట్‌కు అనుగుణంగా వస్త్రాలను ఉత్పత్తి చేయాలన్నారు. అనంతరం 2022–23ఆదాయ వ్యయాలను సంఘం మేనేజర్ రాపోలు శ్రీరాములు వెల్లడించారు. . కార్యక్రమంలో గుర్రం నర్సింహ, గోశిక నర్సింహ, గోశిక చక్రపాణి, బడుగు అంజయ్య, గోశిక అంజయ్య, గంజి వెంకటేశం, సిబ్బంది ప్రభాకర్, వాసుదేవ్, రాములు, పారిశ్రామికులు తదితరులు పాల్గొన్నారు.


మాహాసభలో మాట్లాడుతున్న కందగట్ల భిక్షపతి

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తుర్కపల్లి: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మండల అధ్యక్షుడు బానోత్ శత్రునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. అనంతరం బీజేవైఎం నూతన కమిటీని బీజేవైఎం మండల అధ్యక్షుడు భాస్కర్ కానుగంటి భాస్కర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా దీపక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ నాయక్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జక్కసుల వెంకటేష్, కందుకూరి చల్మయ్య, మేకల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఆకుల సైదులు, కుమారు, క్రిష్ణ, రమేశ్‌నాయక్, సాయికుమార్, ఆకుల భాస్కర్, చాంద్‌పాషా పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నియామకపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

బీజేపీని ఓడించడానికి కార్మికులంతా ఏకంకావాలి


ఆటో కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న కల్లూరి మల్లేశం

తుర్కపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికి కార్మికులంతా ఏకంకావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు కార్మికులకు నష్టం చేసే నూతన మోటర్ వాహన చట్టం తీసుకొచ్చి ప్రైవేట్ వాహనాలు నడుపుకునే వారి జీవితాలతో చలగాటమాడుతుందన్నారు. కేంద్రంలో ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న బీజేపీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు .ఈ కార్యక్రమంలో గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ అధ్యక్షుడు సత్తయ్య, బలరాం, కట్కూరి వెంకటేశం, పోచయ్య, వెంకటేశం, రమేశ్, భాస్కర్, మల్లేశం పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం

బొమ్మలరామారం : రైతుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటం అయిలేష్ కుమార్ అన్నారు. మండలంలోని తిమ్మాపూర్‌లో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి రాజు,దాసరి మహేందర్, దండు యాదగిరి,పాశం భాను, మల్లయ్య, పోచయ్య, ఆనంద్, హరిబాబు, సుధాకర్ , కృష్ణమూర్తి, స్వామి, ఆంజనేయులు, ప్రభాకర్, యాదగిరి, బాల్‌నర్సయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వం అందజేస్తున్న అయిలేష్

బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక


నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎల్లంబావి గ్రామంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్, ఉపాధ్యక్షుడు కంది ధాన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 64వ బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బూత్ అధ్యక్షుడిగా పొట్టబత్తిని బాలరత్నం, ఉపాధ్యక్షులుగా పిల్లలమర్రి శ్రీనివాస్, కొంగరి వేణుకుమార్, ప్రధానకార్యదర్శిగా కంకల భాస్కర్, సహాక కార్యదర్శులుగా తాటి శివ, బాలెం వెంకటేష్, సభ్యులుగా రాజశేఖర్, సంజీవరెడ్డి, అశోక్,రామలింగం, గణేష్, మహేష్, రోహిత్, శివ, కృష్ణయ్య,రాజేష్, వేణు, శేఖర్,పవన్, విఘ్నేష్, నరేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో నాయకులు కంది లక్ష్మారెడ్డి, కైరంకొండ అశోక్, సుర్కంటి రవీందర్‌రెడ్డి, గుర్రం లింగారెడ్డి, కంది మల్లారెడ్డి, కంకల శేఖర్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, తడక రమేశ్, నాయకులు భారత లవకుమార్, తడక గౌరీశంకర్, కుడికాల బలరాం, రాము, పాలాది యాదగిరి, గంజి యుగేందర్, రుద్ర చందు, అరవింద్, ధర్మేందర్, జగదీశ్, మహేశ్, భోగ సాయి, తేజ, శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, ఏలే శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న తడక వెంకటేశం

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు
- పలు గ్రామాల్లో శిలువ ప్రదర్శనలు

భువనగిరి : భువనగిరి పట్టణంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడేను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని గాస్పల్ చర్చి, మన్నా, సీఎస్ఐ, జోజప్ప చర్చిలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా చర్చిల ఫాదర్స్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ కేంద్రంలోని బాప్టిస్ట్, గిల్గాలు చర్చిలలో ఏసు ప్రభువుకు శిలువ వేసిన రోజును పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జాకబ్‌రాజు, తిమోతి, డేవిడ్, ఇశ్రాయిల్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని జమ్మాపురం, వీరవెల్లి, కూనూరు, చీమలకొండూరు, బొల్లెపల్లి, నందనం గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. దివ్యబాల స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో దివ్యబాల స్కూల్ వ్యవస్థాపక చైర్మన్ కాటరాజులు, కరస్పాండెంట్ కాట చిన్నప్ప, పాస్టర్ ఆంద్రయ్య, ఫాదర్ పాపయ్య, స్లీవ, జూలియస్, వీరవెల్లి మాజీ ఉపసర్పంచ్ మాదాసు కర్మెలమ్మ జార్జి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా గుడ్‌ఫ్రైడేను క్రైస్తవులు జరుపుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు గుడ్‌ఫ్రైడే సందేశాన్ని వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో పాస్టర్ రేపాల ప్రకాష్, ప్రభువరకుమార్, విక్టర్ ఇమ్మానుయేలు, జేమ్స్ జగదీష్, జెస్సీ మార్టిన్, పి.హిజ్కియా, కేజే అబ్రహంకుమార్, మరియమ్మ, క్రిష్ణమూర్తి, శ్రవన్‌కుమార్, వరప్రసాద్ పలువురు క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో..

యాదగిరిగుట్ట రూరల్: మండలవ్యాప్తంగా గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిల్లో యేసు క్రీస్తు పడిన కష్టాలను తెలుపుతూ క్రీస్తు బోధనలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసు చూపిన మార్గంలో నడవాలని పాస్టర్ బోధించారు.

సికింద్రనగర్‌లో..

మోటకొండూర్: మండలంలోని సికింద్రనగర్ గ్రామంలో గుడ్ ఫ్రైడేను తిరుకుటుంబ దేవాలయం (చర్చి) వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తును సిలువ వేసి చిత్రహింసలు చేసిన దృశ్యాలను క్రైసవులు గుర్తు చేసుకుంటూ గ్రామంలోని కాలనీలలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ బాలస్వామి, జాన్‌పాల్, మాదాసు అజయ్‌కుమార్, బందనాథం సురేష్, యేసురత్నం, అమరేష్, వినయ్ ఉన్నారు.

గుండాల : మండలవ్యాప్తంగా గుడ్ ఫ్రైడేను శుక్రవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిలలో ప్రార్థనలు చేశారు. శాంతియుత సమాజం కోసం చేపట్టిన సన్మార్గ జీవనాన్ని గుర్తు చేసుకు న్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.


భువనగిరి : గాస్పల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


మోటకొండూర్ : సికింద్రనగర్‌లో శిలువ వేసుకుని ప్రదర్శన నిర్వహిస్తున్న భక్తులు


గుండాల : మరిపడిగ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


భూదాన్‌పోచంపల్లి : గిల్గాలు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


రామన్నపేట : చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


యాదగిరిగుట్ట రూరల్: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ఏర్పాట్ల పరిశీలన


సమావేశ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ సుబ్రహ్మణ్యం

మర్రిగూడ : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నేడు ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డిపై ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం చండూరు ఆర్డీఓ డి.సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవిశ్వాస సమావేశానికి 2/3 కోరం ఎంపీటీసీలు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అవిశ్వాస తీర్మాణాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ధరణి స్పెషల్ డ్రైవ్‌లో డివిజన్ వ్యాప్తంగా 2098 దరఖాస్తులకు పరిష్కారం చూపే దిశగా చొరవచూపుతున్నామన్నారు. డివిజన్ వ్యాప్తంగా 307పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, నాలుగు ఎస్ఎస్‌టీ టీంల ద్వారా చెక్‌పోస్టుల ఏర్పాటు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, 32సెక్టార్ ఆఫీసర్లు ఎన్నికల విధుల్లో నిమగ్నమయ్యారని అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చినమునయ్య, డీటీ జూటూరు తారకరామన్, సీనియర్ అసిస్టెంట్‌లు బరిగెల సుదర్శన్, శ్రీనునాయక్, ఆర్ఐలు బషీర్‌అలీ, పాండురంగారెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా విగ్రహం

రామన్నపేట: రామన్నపేట పట్టణంలోని చిట్యాల– భువనగిరి రోడ్డు, సుభాష్ రోడ్డు విస్తరణ చేయడంతో సెంటర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం రోడ్డు మధ్యకు వచ్చింది. దీంతో పెద్ద వాహనాలు మలిపే క్రమంలో అదుపుతప్పి విగ్రహాన్ని తాకే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ద్విచక్ర వాహనాలు అదుపు తప్పతున్నాయి. భువనగిరి వైపు నుంచి వచ్చే వాహనాలు విగ్రహం వద్దకు రాగానే కుడివైపు మళ్లి పోతున్నాయి. అధికారులు స్పందించి విగ్రహాన్ని పక్కన ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


రామన్నపేట: రోడ్డు మధ్యలో ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహం

బొడ్రాయికి జలాభిషేకం


బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హోమాలు, బొడ్రాయికి జలాభిషేకాలు నిర్వహించారు. బొడ్రాయి వద్ద గ్రామస్తులు ప్రత్యే పూజలు నిర్వహించారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


హోమం నిర్వహిస్తున్న భక్తులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధ్వజ స్తంభం, విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో హోమం, కలశ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.